కొండాపూర్ : కొత్తగూడ ప్రశాంత్‌నగర్‌లోని శ్రీకట్టమైసమ్మ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు.

మూసాపేట: మూసాపేటలోని శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయంలో శ్రీలక్ష్మీ దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు

బాలానగర్: ఫతేనగర్ జవహర్‌కాలనీ కనక దుర్గ ఆలయంలో శ్రీగాయత్రిదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

బాలానగర్: ఓల్డ్‌బోయిన్‌పల్లి ప్రస్సన్నాంజనేయ స్వామి ఆలయంలో గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

రాజేంద్రప్రసాద్ కుటుంబ సభ్యులకు పరామర్శ

కేపీహెచ్‌బీ కాలనీలో నివాసం ఉండే సినీ నటుడు రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి (38) గుండెపోటుతో మరణించింది. శుక్ర వారం రాత్రి గాయత్రికి గుండెపోటు రావ డంతో... వెంటనే వైద్యశాలకు తరలించి చికిత్స చేస్తుండగా ఆమె మరణించింది. గాయత్రికి భర్త, ఓ కుమారుడు, కూతురు ఉన్నది. కాగా..శనివారం కేపీహెచ్‌బీ కాలనీ హిందు అపార్ట్‌మెంట్‌లోని రాజేంద్రప్రసాద్ నివాసంలో కుమార్తె గాయత్రి భౌతికకాయా నికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు, కేపీహెచ్‌బీ కాలనీ కార్పొరేటర్ మండడి శ్రీనివాస్‌రావులు పూలమాలతో నివాళులర్పించారు. రాజేంద్రప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశాడు. అమిర్నెని సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 5

చెక్ బౌన్స్ కేసులో అరెస్టు

సిటీబ్యూరో, అక్టోబర్ 5(నమస్తే తెలంగాణ):చెక్ బౌన్స్ కేసులో వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ ప్రొప్రయిటర్ గొల్లపూడి పున్నారావును చెక్‌బౌన్స్ కేసులో అరెస్టు చేశారు. ఈ మేరకు నివినో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. పున్నారావుపై చెక్ బౌన్స్‌పై కూకట్‌పల్లి కోర్టులో క్రిమినల్ దావా వేశారు. సదరు నిందితుడు కోర్టుకు హాజరు కాకపోవడంతో నాన్‌బెయిలబుల్ వా రెంట్ జారీ చేశారు. దీంతో పోలీసులు గుంటూ రులో నిందితుడిని అరెస్టు చేసి కూకట్‌పల్లి కోర్టులో హాజరుపరిచారు. దీంతో కోర్టు నిందితుడిని జ్యూడిషియల్ కస్టడీకి తరలించారు.

వర్సిటీలో జీవో 11 అమలు చేయాలి

జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ పరిధిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు సంబంధించిన జీవో ఎంఎస్ నంబర్ 11ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, వేతన సవరణలు, బకాయిలను వెంటనే చెల్లించాలని వర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డిమాండ్ చేశారు. శనివారం వర్సిటీలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. వర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు పాల్గొ న్నారు. – కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 5

చందానగర్‌లో సీబీజే గోల్డ్, శుభశ్రీ సిల్క్ ప్రారంభం

అందమైన గోల్డ్, డైమండ్ ఆభరణాలను అందించేందుకు చందానగర్‌లో సీబీజే గోల్డ్ అండ్ డైమండ్స్, శుభశ్రీ సిల్క్ ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. సినీ నటి నిధి అగ ర్వాల్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ వేడుకలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ఇక్క డున్న డిజైన్లు, వెరైటీలు అన్ని షోరూంల కంటే భిన్నంగా ఉన్నాయని, మరెక్కడా లేవన్నారు. షోరూం ఎండీ జానా సురేశ్ మాట్లాడుతూ.. సీబీజే గోల్డ్ అండ్ డైమండ్స్, శుభశ్రీ సిల్క్ తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన ప్రతిచోట అనతి కాలంలోనే నంబర్‌వన్ షోరూంగా నిలుస్తుందన్నారు. దసరా, దీపావళి వేడుకల సందర్భంగా బంగారు ఆభరణాలపై మజూరీ లేని, తరుగులో 26శాతం తగ్గింపు, డైమండ్ క్యారెట్‌పై రూ.10వేల తగ్గింపు, సిల్వర్ ఆర్టికల్స్‌పై మజూరీ, తరుగు లేదని ఆయన స్పష్టం చేశారు. – సిటీబ్యూరో, అక్టోబర్ 5(నమస్తే తెలంగాణ)

నల్లగండ్లలో చందన బ్రదర్స్ షాపింగ్ మాల్

వస్త్ర ప్రియులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న చందన బ్రదర్స్ షాపింగ్ మాల్ నల్ల గండ్లలో శనివారం ప్రారంభమైంది. సినీ నటి వైష్ణవీ చైతన్య ముఖ్య అతిథిగా హాజరై మాల్‌ను ప్రారంభించారు. అందరికీ అందుబాటు ధరల్లో వన్‌స్టాప్‌మాల్‌గా చందన బ్రదర్స్ షాపింగ్ మాల్ ఉంటుందని షోరూం మేనేజింగ్ డైరెక్టర్ జానా సురేశ్ తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో 40 ఏండ్లుగా వస్త్ర వ్యాపారాలు చేస్తూ ప్రజల మన్ననలను పొందిన చందన బ్రదర్స్ అత్యాధునిక వస్త్ర షోరూమ్‌లను ప్రారంభిస్తోందని తెలిపారు. ఐటీ కారిడార్‌లో నల్లగండ్ల నివాస ప్రాంతా లకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. అక్కడి ప్రజలకు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతోనే ఇక్కడ చందన బ్రదర్స్ షాపింగ్‌మాల్ ప్రారంభించామన్నారు. దసరా, దీపావళి పండుగల నేపథ్యంలో ఈ మాల్‌లో 51శాతం వరకు తగ్గింపుతో రాయితీ ఇస్తున్నామని, ప్రతి రూ.1000 కొనుగో లుపై ఒక కూపన్, లక్కీడ్రా, బంపర్ డ్రాలు ఉంటాయని, ప్రతిరోజు బంగారం గెలుచుకునే అవకాశం ఉందని ఆయన తెలిపారు. – సిటీబ్యూరో, అక్టోబర్ 5(నమస్తే తెలంగాణ)

గంజాయి విక్రయిస్తున్న మహిళ అరెస్ట్

మాదాపూర్, అక్టోబర్ 5 : గంజాయి అమ్ముతున్న మహిళను అదుపులోకి తీసు కున్న ఘటన శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీ సులు తెలిపిన ప్రకారం.. శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నానక్‌రాం గూడ లోధబస్తీలో పి.జయశ్రీ(40) గుట్టు చప్పుడు కాకుండా ధూల్‌పేట్‌లో ఉండే బంధువు మహేందర్‌సింగ్ వద్ద గంజాయి కొనుగోలు చేసి నానక్‌రాంగూడలోని తన నివాసంలో విక్రయిస్తున్నట్లు అందిన విశ్వ సనీయ సమాచారంతో శంషాబాద్ ఆబ్కారీ పోలీసులతో కలిసి శేరిలింగంపల్లి అధికా రులు సిబ్బంది జయశ్రీని అదుపులోకి తీసు కుని, ఆమె వద్ద 1.125 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఒకరి ఆత్మహత్యాయత్నం

జగద్గిరిగుట్ట, అక్టోబర్5 : ఓ వ్యక్తి ఆత్మహ త్యాయత్నం చేసిన జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికుల తెలిపిన ప్రకారం.. వెంకటేశ్వరనగర్‌లో నివా సముండే సాయికుమార్(23)పెయింటర్‌గా పని చేస్తాడు. భార్య, ముగ్గురు సంతానం ఉన్నఇతను కొంతకాలంగా ఆర్థికంగా ఇబ్బం దులు పడుతున్నాడు. ఈ నేపథ్యంలో శుక్ర వారం రాత్రి బస్తీ సమీపంలో మద్యం సేవించి చేతిని బ్లేడుతో గాయపర్చుకున్నాడు. రక్తస్రావం కావడంతో కేకలు వేసి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. పోలీసులు అతన్ని గాంధీకి తరలించగా చికిత్స పొందుతు న్నాడు. పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

సెక్యూరిటీ ఇన్‌చార్జి అదృశ్యం

అనురాజ్(ఫైల్)

శేరిలింగంపల్లి, అక్టోబర్ 5: విధు లకు వెళ్తున్నా నంటూ ఇంటి నుంచి బయలుదే రిన ఓ సంస్థలో పని చేస్తున్న సెక్యూరిటీ ఇన్‌చార్జి అదృశ్యమైన ఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. అస్సోంకు చెందిన అనురాజ్ గగోయ్(33), వట్టినాగు లపల్లిలో నివాసం ఉంటూ కోకాపేట్‌లోని ఘర్(జీఏఆర్)లో సెక్యూరిటీ ఇన్‌చార్జిగా పని చేస్తున్నాడు. ఈనెల 2వ తేదీన ఇంటి నుంచి విధులకు వెళ్తున్నానని చెప్పి వెళ్లి తిరి గి రాకపోవడంతో కుటుంబసభ్యులు పని చేస్తున్న సంస్థలో వాకబు చేయగా.. డ్యూటీకి రాలేదని తెలిపారు. తెలిసిన వారిని, బంధువులను ఆరా తీయగా ఆచూకీ లభ్యం కాలేదు. అనురాజ్ భార్య బ్యూలా బైలుంగ్ గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

యువతి అదృశ్యం

సుందరి(ఫైల్)

దుండిగల్, అక్టోబర్5: అను మానాస్పద స్థితిలో ఓ యువతి అదృ శ్యమైన ఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. పోలీసులు తెలిపిన ప్రకారం.. రాజస్థాన్‌లోని పాలి జిల్లా, ప్రతా ప్‌ఘడి సాదిరి గ్రామానికి చెందిన తోరారాం అనే యువకుడు కుటుంబసభ్యు లతో కలిసి 9నెలల కిందట నగరానికి వల సవచ్చి, నగరశివారు, దుండిగల్ మున్సిపా లిటీ పరిధిలోని సారెగూడెంలో నివాస ముంటున్నారు. వినాయక ప్రతిమలను తయారు చేసి, విక్రయాలు కొనసాగిస్తూ జీవనోపాధిని పొందుతున్నారు. ఈ క్రమంలో ఈనెల 4వ తేదీన తోరారాంతో పాటు అతని సోదరుడు నీరజ్, వదిన పూజా, మరో సోదరుడు రమేశ్, చెల్లెలు సుందరి(19) గండిమైసమ్మ చౌరస్తాకు సరుకులు కొనేందుకు పయనమయ్యారు. అదే సమయంతో తనకు కడుపులో నొప్పిగా ఉందని, తాను రాలేనని సుందర్ ఒక్కర్తె ఇంట్లో ఉండిపోయింది. తీరా సరు కులకు వెళ్లిన కుటుంబసభ్యులు ఇంటికి తిరిగివచ్చి చూస్తే సుందరి కనిపించలేదు. దీంతో ఆందోళనలకు గురైన కుటుంబస భ్యులు ఆమె ఆచూకీ కోసం వెతకగా లభిం చకపోవడంతో శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నారు. అయితే సుందరి ఓ యువకుడిని వివాహం చేసుకున్న ఫొటోలు పోలీసులకు పంపించినట్లు సమాచారం.

కల్లుగీత కార్మికులకు కాటమయ్య కిట్ల పంపిణీ



వృత్తిదారులకు కాటమయ్య కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్,అక్టోబర్5:మేడ్చల్ జిల్లా ఎక్సైజ్‌శాఖ ద్వారా మంజూరైన కల్లుగీత కార్మి కులకు కాటమయ్య కిట్లను శనివారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అందిం చారు. కుత్బుల్లాపూర్ మండలానికి చెందిన 10 మంది, బాచుపల్లి మండలానికి చెందిన ఇద్దరికి, దుండిగల్ మండలానికి చెందిన మరో ఇద్దరికి చొప్పున 14 మంది గీత కార్మి కులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కల్లు గీతనే కులవృ త్తిగా నమ్ముకొని జీవిస్తున్న కార్మికుల అభివృ ద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టామని, దానిలో భాగంగానే కల్లుగీత కార్మికులకు రక్షణ వల యాలను మంజూరు సాధ్యమైందని, వీటిని ధరించి ఎలాంటి ప్రమాదాలకు తావునివ్వ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ సీఐ యాదయ్య, ఎస్ఐ రవిరాథోడ్, బీసీ కార్పొరే సన్ అధికారులు పి.రాజేశ్వర్, మొహిద్‌ఖాన్, కమల్‌దాస్, పి.శ్రీనివాస్, గౌడ సంక్షేమ సంఘం ప్రతినిధులు,కార్మికులు పాల్గొన్నారు.

హైడ్రాపై అఖిలపక్షం కమిటీని వేయాలి

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 5: హైడ్రా ద్వారా ఇండ్లు కోల్పోతున్న వారికి న్యాయం చేకూరేందుకు అఖిలపక్షం కమిటీని వేసేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ శని వారం సామాజిక కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్ర మంలో సామాజిక కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

–నార్తసిటీ మెట్రోను సాధించే దిశగా ఈనెల 7వ తేదీన జీడిమెట్ల గాంధీ విగ్రహం వద్ద జరగనున్న మహాధర్నాకు మద్దతు తెలపా లని కోరుతూ శనివారం మెట్రో సాధన సమితి సభ్యులు ఎమ్మెల్యే వివేకానంద్‌ను కోరారు.

జల్సాలకు అలవాటుపడి.. ద్విచక్ర వాహనాలు చోరీ

ఇద్దరు విద్యార్థులు అరెస్ట్

నిందితులు హిమాన్స్,అనిల్

దుండిగల్, అక్టోబర్ 5:విలాసాల కోసం మైనర్‌తో కలిసి ఖరీదైన బైక్‌లను దొంగిలిస్తున్న ఇద్దరు విద్యార్థులను బాచు పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.12లక్షల విలువజేసే 9 బైకు లను స్వాధీనం చేసుకుని, రిమాండ్‌కు తరలిం చారు. సీఐ ఉపేందర్‌రావు తెలిపిన ప్రకారం.. ఏపీలోని పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడుకు చెందిన పామర్తి శ్రీనివాస్ కొడుకు హిమాన్స్ (19) నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బండారిలే అవుట్‌కాలనీలో నివాసముంటు న్నాడు. అదే విధంగా మధ్యప్రదేశ్ రాష్ట్రం, సీది జిల్లా, బాగ్‌హోస్ గ్రామానికి చెందిన అనిల్ అలి యాస్ బెంగాలి అనిల్(19) బాచుపల్లిలోని రాజీవ్‌గాంధీనగర్‌లో నివాసముంటున్నాడు. వీరిద్దరు మియాపూర్‌లోని ఓ ప్రైవేట్ కళాశా లలో డిగ్రీ చదువుతున్నారు. వీరికి ఇంటర్ చదువుతున్న ప్పటి నుంచే పరి చయం ఉన్నది. జల్సాలకు అలవాటుపడి కుటుంబసభ్యులు పంపించే డబ్బులు సరిపోకపోవడంతో బైక్‌లను దొంగిలించాలని గత ఆరు నెలల కిందట నిర్ణయించుకున్నారు. వీరికి తోడు ఇంటర్ చదువుతున్న(16)బాలుడిని తమ ముఠాలో చేర్చుకున్నారు. ఖరీదైన బైక్‌లనే మాత్రమే దొంగిలించే వీరు ఈ ఏడాది సెప్టెంబర్ 18వ తేదీన రాత్రి నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి,ప్రగతినగర్‌లోని త్రీమంకీస్ చౌరస్తావద్ద ఇంటిముందు పార్కింగ్ చేసిన(ఆర్15) బైక్‌ను దొంగిలించారు. అదేరోజు బాధితుడు బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో శనివారం ఉదయం రాజీవ్‌గాంధీన గర్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వ హిస్తుండగా.. తాము దొంగిలించిన బైక్‌తో హిమాన్స్,అనిల్ పట్టుబడ్డారు. అదుపులోకి తీసుకుని విచారించగా.. బాచుపల్లితో పాటు కేబీహెచ్‌బీ, ఆర్సీపురం పోలీస్‌స్టేషన్‌లో పరి ధిలో ద్విచక్ర వాహనాలను దొంగిలించినట్లు అంగీకరించారు. దీంతో నిందితుల నుంచి రూ.12లక్షల విలువైన తొమ్మిది బైక్‌లను స్వాధీనం చేసుకున్న పోలీసులు ఇద్దరిని రిమాండ్‌కు తరలించారు. వీరితో కలిసి చోరీ లకు పాల్పడుతున్న మైనర్‌బాలుడిని జువైనల్ కోర్టులో హాజరుపరిచారు. కాగా, నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులను ఉన్నతా ధికారులు అభినందించారు.

మంజీరా రోడ్డు సమస్యకు నేటితో పరిష్కారం

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

మాదాపూర్/మియాపూర్, అక్టోబర్ 5: మంజీరా రోడ్డు సమస్యకు నేటితో పరిష్కారం లభించిందని ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెక పూడి గాంధీ అన్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ పరి ధిలోని రూ.4 కోట్ల 31 లక్షల 50 వేల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పను లను శనివారం ఎమ్మెల్యే గాంధీ, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..హఫీజ్‌పేట్ డివిజన్ అభివృద్ధికి బాటలువేస్తూ ప్రజలకు సుఖవంత మైన ప్రయాణాన్ని అందించేందుకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టడం సంతోషంగా ఉంద న్నారు. రూ.40కోట్లతో మంజీరా మంచినీటి పైప్‌లైన్ పనులను పునరుద్ధరించడం, పైప్‌లైన్ దాదాపు 7 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ పూర్తి చేయడం జరిగిందన్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులతో చుట్టు పక్కల కాలనీ ప్రజలకు ట్రాఫి క్‌తో ఉపశమనం కలుగనుందన్నారు.

– హఫీజ్‌పేట్ ప్లైవ్ నుండి విజేత సూపర్ మార్కెట్ వరకు మంజీర రోడ్డులో రూ. 1.97 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయగా, విజేత సూపర్ మార్కెట్ (వైశాలి నగర్) ఎదురుగా ఉన్న మంజీరా రోడ్డు నుంచి మై హోమ్ జెవెల్ వెనుక గేట్ వరకు రూ.1.95 కోట్ల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయగా ఆర్‌టీసీ కాలనీ నుంచి జాతీయ రహ దారి వరకు మురళీధర్ సొసైటీ రోడ్డు వరకు రూ.39.50లక్షల వ్యయంతో చేపట్టనున సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది..

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని, అన్నదానం పేద వారి ఆకలితీర్చే గొప్ప యజ్ఞ మని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. చందానగర్ లోని హుడా కాలనీలో హోప్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్‌తో కలిసి 100వ వారం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ కార్పొరే టర్ అశోక్ గౌడ్, మాజీ కౌన్సిలర్ లక్ష్మీ నారా యణ గౌడ్, రఘునాథ్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, కరు ణాకర్ గౌడ్, బాలింగ్ గౌతమ్ గౌడ్ ఉన్నారు.

సకల సౌకర్యాలతో సర్కిల్ కార్యాలయం

మియాపూర్ : నిత్యం వందలాది ప్రజలకు సేవలను అందించే జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యా లయానికి సకల వసతులను కల్పిస్తున్నట్లు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. అదనపు వసతుల వల్ల ప్రజలకు ఎంతో సౌకర్యం కలుగుతుందన్నారు. రూ.29.80 లక్షలతో చేపట్టనున్న చందానగర్ సర్కిల్ కార్యాలయ మరమ్మతులతో పాటు లిఫ్ట్ నిర్మాణం, ప్రహరీ నిర్మాణ పనులకు డీసీ మోహ న్‌రెడ్డితో కలిసి గాంధీ శనివారం శంకుస్థాపన చేశారు.ఈఈ రాజు, డీఈ ప్రవంతి, దుర్గాప్ర సాద్, ఏఈ ప్రతాప్, పీవో ఉషారాణి, పార్టీ నేతలు అశోక్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, రఘునాథ్‌రెడ్డి, వినోద్‌రావు, కరుణాకర్,రాజు యాదవ్, గౌతం గౌడ్, జనార్దన్‌రెడ్డి, అక్తర్, చంద్రకాంత్‌రావు, అక్బర్ ఖాన్, వెంకటేశ్, యాదగిరి, నరేందర్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

‘ఎంఎల్ఆర్ఐటీఎం’లో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

బీఆర్ఎస్ భవన్‌లో శనివారం వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవిరం గారావు సహచర కార్పొరేటర్లు, ఎమ్మెల్సీ వాణి దేవి, మాజీ ఎమ్మెల్యేలు పద్మ దేవేందర్‌రెడ్డి, గొంగిడిసునీతలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. – మియాపూర్, అక్టోబర్ 5

దుండిగల్/బాలానగర్,అక్టోబర్ 5 : దుండిగల్‌లోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెం ట్(ఎంఎల్ఆర్ఐటీఎం), ఫార్మసీ కళాశా లలో శనివారం బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. బతుకమ్మ సంబు రాల్లో 4వ రోజు నాన బియ్యం బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించి ఏర్పాటు కార్య క్రమంలో కళాశాలకు చెందిన మహిళా అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకలకు హాజరు కాగా, కళాశాల కోశాధి కారి మర్రి మమత రాజశేఖర్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్ డా.పీ.శ్రీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. క్లబ్ 64 నిర్వాహకులు డా.ప్రవంతి, డా.చైతన్య, హేమలతతో పాటు పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

– బాలానగర్: ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ పరిధి మల్లికార్జునకాలనీలో కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ నివాస ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళలు తీరొక్క రంగులతో పేర్చిన బతుకమ్మలతో ఆటపాటలతో సంబురాలు జరుపుకున్నారు.

మాదాపూర్‌లోని శిల్పారామంలో దసరా, బతుకమ్మ ఉత్సవాలు, సౌరీస్ ఆఫ్ ఇండియా ఉత్సవాల్లో భాగంగా పలువురు నృత్యకారుల సాంస్కృతిక ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. శిల్పారామం మహిళా సిబ్బంది, విచ్చేసిన సందర్శకులతో కలిసి బతుకమ్మ ఆట, పాట లతో సండడి చేశారు. - కొండాపూర్

నూతన ఆవిష్కరణలకు దరఖాస్తుల ఆహ్వానం

మియాపూర్, అక్టోబర్ 5: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని రిషి మహిళా ఇంజినీరింగ్ కళా శాల ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ ఐడీయా హ్యాకథాన్ 4.0 పేరిట నూతన ఆవిష్కరణలకు దర ఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ రాజశ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 18-35 ఏండ్ల మధ్య గలవారు అర్హులని, ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 10వ తేదీలోగా కళా శాలలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు కృష్ణ చైతన్య 9010609778 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

ప్రభుత్వ స్థలాల్లో వెలసిన అక్రమ నిర్మాణాలు కూల్చివేత

చెరువులో నిర్మించిన ప్రహరీని కూల్చివేయిస్తున్న అధికారులు

దుండిగల్, అక్టోబర్ 5: ప్రభుత్వభూ ములు,చెరువులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను కుత్బుల్లాపూర్ తహసీల్దార్, అధికారులు శనివారం కూల్చివేశారు. ఆర్ఐ కలీం తెలిపిన ప్రకారం.. కుత్బుల్లాపూర్ మండలం, గాజులరామారం పరిధిలోని సర్వేనంబర్ 307, ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు సమా చారం అందుకున్న రెవెన్యూ సిబ్బంది అక్కడ ఇటీవల నిర్మించిన ఓ గదిని, బేసి మెంట్‌ను జేసీబీతో నేలమట్టం చేశారు. అదే విధంగా సర్వే నంబర్ 335, మద్దెల చెరు వును పూడ్చి నిర్మించిన ప్రహరీతో పాటు రెండు గదులు, రెండు బేసిమెంట్లను సైతం కూల్చివేసినట్లు ఆర్ఐ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూములను ఆక్ర మించి నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.

టీ-హబ్‌లో తెలంగాణ ఐకాన్ అవార్డుల ప్రదానోత్సవం

విభిన్న రంగాల్లో ఉత్తమంగా రాణిస్తున్న వారికి తెలంగాణ బ్లాగర్స్ ఆధ్వర్యంలో శనివారం నాలెడ్జ్‌సిటీలోని టీ-హబ్‌లో తెలంగాణ ఐకాన్ అవార్డులతో సత్కరించింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌మిశ్రా ముఖ్య అతిథిగా హాజరై బహుమతు లను అందజేశారు. ఈ వేడుకలో ఇన్‌ఫ్లూయెన్సర్లు, యూట్యూబర్లు, బ్లాడర్లు, ఎంటర్‌ప్రెన్యూర్స్, ఫిల్మ్, మూజిక్, టెలివిజన్, ఆర్ట్స్, లైఫ్‌స్టైల్ తదితర రంగాల్లో ఉత్తమంగా రాణిస్తున్న వారిని ఎంపిక చేసి అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో గ్లోబల్ బ్లాగర్స్, తెలంగాణ బ్లాగర్స్ కమ్యూనిటీల వ్యవస్థాపకుడు అబ్దుల్ ముయిద్ పాల్గొన్నారు. –కొండాపూర్, అక్టోబర్ 5

అన్న, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసి దీవెనలు తీసుకుంటున్న కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ

ఘనంగా కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ పుట్టినరోజు వేడుకలు

శంభీపూర్‌కృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు

దుండిగల్,అక్టోబర్ 5: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత, దుండిగల్ మున్సి పాలిటీ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సంద ర్భంగా నియోజకవర్గం పరిధిలోని ఆయన అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యక ర్తలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పూలబొ కేలు, శాలువాలతో సత్కరించారు, కేక్‌లు కటిచేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం శంభీపూర్‌కృష్ణ సంగారెడ్డి, వైకుంఠపురంలోని శ్రీవేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకుని ప్రత్యే క పూజలు నిర్వహించగా.. వేదపిండితులు ఆశీర్వచనాలు అందజేశారు.

– తన పుట్టినరోజును పురస్కరించుకుని కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ శనివారం బీఆర్ఎస్ పార్టీ అధినేత,తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌ను కలుసుకుని ఆయన న